తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం | సూర్యపేట | యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
24 మార్చి 2024
పేజీలు : 08
Follow :

# యువతా..కదులు..

## ఓటు నమోదుకు చివరి తేదీ ఏప్రిల్ 15

వార్తా మెయిన్‌లో



## మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నిర్ణీత సమయంలోగా ఆమోదించడం జరుగుతుంది : జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్




వార్తా మెయిన్‌లో

# సంప్ర దాయ పార్టీలు... వామా పక్షాలు..ఒకటే దారిలో..

## ఓవైపు సెక్యులరిజం , మరోవైపు అనుబంధ సంఘాలు

## ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల పట్ల అనాలోచిత కుట్ర

## ప్రముఖ విద్యావేత్త , న్యాయ నిపుణులు మహమ్మద్ అసద్ ..

ఖమ్మంజిల్లా బ్యూరో,మార్చి23(జనంసాక్షి)



భారతీయ జనతా పార్టీని మినహా ఇస్తే.. మిగతా సాంప్రదాయ పార్టీలు , వామపక్షాలు సైతం ఒకే దారిలో తమ రాజకీయాలను , ఎత్తుగడల పేరుతో కొనసాగిస్తూ.. ఓవైపు సెక్యూలరిజం మరోవైపు పార్టీ అనుబంధ సంఘాల పేరుతో.. దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై అనాలోచిత కుట్ర తో.... పార్టీ పదవులలో , ప్రభుత్వ పదవులలో సమంజస ప్రాతినిధ్యం లేకుండా చేస్తున్నారని , ఫలితంగా ఈ ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనార్టీ వర్గాలు రాజకీయంగానే కాకుండా సామాజికంగా కూడా ఎదగకుండా.. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ ఇంకా.. అణ గారిన వర్గాలు ఉండి పోతున్నాయని ప్రముఖ విద్యావేత్త , న్యాయనిపుణులు మహమ్మద్ అసద్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు లేకుంటే మరి రాజకీయ ప్రాతినిధ్యం ఎలా ఉండేది ? బీసీ , మైనార్టీలకు జనరల్ స్థానాల్లోనే పోటీ చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో ... వారి ప్రాతినిధ్యం చట్టసభలలో ఏ విధంగా ఉందో ? గమనిస్తే.. పై ప్రశ్నకు సమాధానం లభిస్తుందనీ .. మహమ్మద్ అసద్ పేర్కొంటూ .. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభివృద్ధి ఏ విధంగా సాధ్యమో వివరంగా ప్రస్తావిస్తున్నారు. ఆయన మాటలలో.... లౌకికత్వం , ప్రజాస్వామ్యం , బడుగు బలహీన వర్గాలు పేరుతో సాంప్రదాయ పార్టీలు ... వామపక్షాలు సైతం ... ముస్లిం మైనార్టీ వర్గాలను ఓటు బ్యాంకుగా పరిగణించే వ్యూహాత్మక తప్పిదాన్ని చేశాయి , చేస్తున్నాయి . అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ వంటి బహుజనుల విషయంలో సైతం పార్టీ అనుబంధ సంఘాల చట్రాలను ఏర్పాటు చేసి , అందులోనే ఈ ఎస్సీ, ఎస్టీ, బీసీ తో పాటు ముస్లిమ్ మైనార్టీ వర్గాలను అణగదొక్కారు. పార్టీల పదవులలో నేరుగా ఈ వర్గాలకు ప్రాతినిధ్యం లభించకుండా పార్టీలకు అనుబంధంగా ఎస్సీ ,ఎస్టీ ,బీసీ , మైనార్టీ శాఖలను ఏర్పాటు చేయడం అందులో నే ఆయా వర్గాల వారికి నాయకత్వం బాధ్యతలు అప్పగించడం.. కార్యవర్గ సభ్యుల కమిటీలలో, కార్యదర్శి వర్గ కమిటీలలో పోలేడ్ బ్యూరో కమిటీలలో... ఈ వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించకపోవడం ... అనాలోచిత లేదా లోచిత లేకుంటే వ్యూహాత్మక తప్పిదంగా అభివర్ణించక తప్పదు. సంప్రదాయ పార్టీలు , వామపక్షాలు సైతం ,అదే దారిలో ఒక సమూహాన్ని ఈ విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలుగా చీల్చడం.. అనుబంధ సంఘాల లోనే వారికి నాయకత్వ బాధ్యతలకు పరిమితం చేయడం ... నేటి దౌర్భాగ్య స్థితికి కారణం. అనేక సాంప్రదాయ పార్టీలు , వామపక్షాల నాయకత్వం ఉన్నత వర్గాల చేతులలోనే ఉండటం ... సంప్రదాయ పార్టీలు అనుసరిస్తున్న కుల ,మత ప్రాతిపాదికలపైనే వామపక్షాలు కూడా.. రాజకీయ ఎత్తుగడలు పేరుతో సీట్ల కేటాయింపు ప్రక్రియను అనుసరించడం .... నేడు ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,ముస్లిం మైనార్టీల దామాషా ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం కొరవడడం జరిగింది. ఇలాంటి నేపథ్యం ... జాతీయస్థాయి పార్టీల ఉనికి దెబ్బ తీసేలా ప్రాంతీయ పార్టీలు ఆవిర్భవించాయి. ఆయా వర్గాల సామాజిక న్యాయం కోసం సంప్రదాయ పార్టీలు మాత్రమే కాకుండా వామ పక్షాలు కూడా తమ పార్టీ పదవులలో తమ పార్టీ కేటాయించే సీట్లలో ... ఆయా వర్గాల దామాషా ప్రకారం సీట్ల ప్రాతినిధ్యం చట్టసభలలో పెరగాల్సిన ఆవశ్యకత ఉంది. సమకాలీన రాజకీయాలు ఈ విధంగా జరగకపోవడంతో ... హిందువులకు ప్రాతినిధ్యం వహించే పార్టీగా బిజెపి ముస్లింలకు ప్రాతినిధ్యం కల్పించే పార్టీగా ఎం.ఐ.ఎం. , ఆల్ ఇండియా ముస్లిం లీగ్ , జాతీయ స్థాయి పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో రెడ్ల పార్టీగా , ఆంధ్రాలో తెలుగుదేశం పార్టీ కమ్మ పార్టీగా ముద్ర పడటం... ఆయా వర్గాలకే ప్రాతినిధ్యం కల్పించడం ప్రధాన కారణం . ఇలాంటి విభజిత రాజకీయాలకు స్వస్తి పలుకాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో , భవిష్యత్తులో ... ఎస్సీ, ఎస్టీ బీసీ , మైనార్టీలకు రాజకీయ ప్రాతినిధ్య గరిష్టంగా తగ్గటమే కాకుండా.. రిజర్వేషన్లు తొలిగే ప్రమాదం , కులానికి ఒక మతానికి ఒక పార్టీ ఏర్పాటు కావడం తథ్యం. కాబట్టి , సాంప్రదాయ , వామపాక్షాల పార్టీలు ఇప్పటికైనా దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి.

# పారిశుద్ధ్యంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి..



వార్తా 7లో..

# ధరణితో కోట్లు కొల్లగొట్టిన రెవెన్యూ అధికారులు

- బడా బాబుల ముడుపులకు మడుగులొత్తిన రెవెన్యూ అధికారులు
- ఖుదాబక్ష్ పల్లి లో 1500 ఎకరాలు డబల్ రిజిస్ట్రేషన్
- భారీ భూ కుంభకోణం రెవెన్యూ అధికారుల కమిషన్ ఐదు నుండి ఏడు కోట్లు
- 2021 నుండి 2023 వరకు చక్రం తిప్పిన తాసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్
- కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఈ భారీ భూ కుంభకోణం పై విచారణ జరిగేన



**మర్రిగూడ, మార్చ్ 23, జనంసాక్షి:**
మర్రిగూడ మండలంలో ఖుదాబక్ష్ పల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో గల సర్వేనెంబర్ 38, 39, 40, 41, 42, 43, 44, 45, 46, 47,48,49 లో గల 1500 ఎకరాల భూమి కలదు, ఈ భూములు గతంలో రైతుల నుండి అప్పటి

మిగతా 2లో..

# ధరణితో కోట్లు కొల్లగొట్టిన రెవెన్యూ అధికారులు

**బడా బాబుల ముడుపులకు మడుగులొత్తిన రెవెన్యూ అధికారులు**

**ఖుదాబక్ష్ పల్లి లో 1500 ఎకరాలు డబల్ రిజిస్ట్రేషన్**

**భారీ భూ కుంభకోణం రెవెన్యూ అధికారుల కమిషన్ ఐదు నుండి ఏడు కోట్లు**

**2021 నుండి 2023 వరకు చక్రం తిప్పిన తాసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్**

**కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఈ భారీ భూ కుంభకోణం పై విచారణ జరిగేన**





మాజీ ముఖ్యమంత్రి చెందిన కుటుంబ సభ్యులు ఈ భూములను కొనుగోలు చేసినట్టు తెలుస్తుంది, ఈ భూములు రిజిస్ట్రేషన్ అయ్యాయి కానీ మోటేషన్ చేయించుకోలేదు, అయితే 2018లో ధరణి వచ్చిన తర్వాత మళ్లీ ఆ పాత రైతులకి పాసుబుక్కు లు రావడం జరిగింది, ఇదే అదునుగా రెవెన్యూ అధికారులే మధ్యవర్తులుగా మారి ఈ భూములను అమ్మకం కొనుగోలు చేశారు, రికార్డుల ప్రకారం ఈ భూములను రిజిస్ట్రేషన్ చేయవద్దు, 2021 లో గల తాసిల్దార్ మరియు డిప్యూటీ తాసిల్దార్ ఎకరానికి 30 నుండి 50 వేల రూపాయలు తీసుకుని రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలుస్తుంది, ఆర్థిక లావాదేవీలు మొత్తం ఆఫీసులో ఆ పనిచేసే ఒక ప్రైవేట్ ఎంప్లాయ్ బ్యాంక్ ట్రాన్సాక్షన్ పరంగా జరిగినట్టు తెలుస్తుంది, అప్పటి అధికారంలో ఉన్న పెద్దల సహకారంతోనే 1500 ఎకరాలు భూ కుంభకోణం జరిగినట్టు తెలుస్తుంది, అప్పటి ప్రభుత్వంలో ఉన్న పెద్దలు కూడా 600 ఎకరాలు వరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలుస్తుంది, గత ప్రభుత్వంలో ఉన్న ఒక ఎమ్మెల్యే కూడా ఇందులో భారీగానే వందల ఎకరాలు ఉన్నట్లు తెలుస్తోంది, రెవెన్యూ అధికారులు భారీగా అక్రమ ఆస్తులు కూడా పెట్టినట్టు తెలుస్తుంది, కోట్లలో ముడుపులు అందిన విషయం ఇద్దరు విలేకరులు ఒక తాసిల్దార్ మాట్లాడుకుంటూనే ఫోన్ రికార్డు లీకై పెనుసంచలనం సృష్టించింది, ఈ విషయంపై ఉన్నత రెవెన్యూ అధికారులు వివరణ అడగగా భారీగా ముడుపులు చెల్లించుకున్నట్టు తెలుస్తుంది, ఈ భారీ భూ కుంభకోణంపై విచారణ జరిపి అప్పటి రిజిస్ట్రేషన్లు జరిపిన అధికారులపై కొనుగోలు జరిపిన బడా బాబులపై విచారణ జరిపిచర్యలు తీసుకోవాల్సిందిగా మండల ప్రజలు కోరుతున్నారు,.

ఇంకా పూర్తి ఆధారాలతోని రేపటి సంచికతో మీ ముందుకు

## అనారోగ్యంతో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ మృతి..



చింతపల్లి మార్చి 23(జనం సాక్షి) చింతపల్లి మండలం ఆంధ్రజ్యోతి విలేకరి పీఠం వెంకటేష్ శనివారం తెల్లవారు జామున మృతి చెందారు. దీర్ఘకాలంగా విలేకరిగా పనిచేస్తున్న పేదల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారు. ఆయన కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు న్నారు. అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో శనివారం ఉదయం. ప్రైవేటు ఆస్పత్రిలో మరణించారు. ఆ విషయం తెలుసుకున్న వివిధ పార్టీలకు చెందిన నాయకులు,, జర్నలిస్టులు, మృతదేహానికి నివాళులర్పించారు. వాళ్ల కుటుంబన్ని పరామర్శించి ప్రగడ సానుభూతి తెలిపారు. శనివారం సాయంత్రం చింతపల్లిలో వున్న శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

## సీనియర్ జర్నలిస్ట్ పీఠం వెంకటేశ్వర్లు మృతి

**పత్రికా రంగానికి తీరని లోటు : ఏరుకొండ రాము**

కొండమల్లేపల్లి మార్చి 23 జనం సాక్షి : నల్గొండ జిల్లా చింతపల్లి మండల సీనియర్ ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ పీఠం వెంకటేశ్వర్లు మృతిచెందారు హఠాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు ఈ క్రమంలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం పీఠం వెంకటేశ్వర్లు తుదిశ్వాస వదిలారు వారి మృతి పత్రికా రంగానికి తీరని లోటు అని సీనియర్ జర్నలిస్టు దేవరకొండ ఆంధ్రప్రభ ఆర్సీ ఇంచార్జ్ ఏరుకొండ రాము అన్నారు వారితో తనకున్న స్నేహాన్ని ఆత్మీయతను తలచుకున్నారు పాత్రికేయ విలువలకు పట్టంగడుతూ వారు రాసిన ఎన్నో వార్తలు ప్రజాసంక్షేమానికే ప్రాధాన్యతఇచ్చాయని సీనియర్ జర్నలిస్టు పీఠం వెంకటేశ్వర్లు గుండెపోటుతో హఠాన్మరణం చెందడం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు గత ఇరవై ఏళ్లుగా పాత్రికేయ రంగానికి ఆయన చేసిన సేవలు మారువలేనివని, ఆయన మరణం తీరని లోటని విచారం వ్యక్తం చేశారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కొట్టడం వల్లనే రాజు మృతి..



చింతపల్లి మార్చి 23(జనం సాక్షి) చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన సంపంగి మల్లయ్య అతని కొడుకు కోటేష్ ను అదే గ్రామంలో కొత్తగా నిర్మించే పశువుల దావకాన సమీపంలో మాట్లాడుతుండగా కర్రతో రాజును కొట్టడంతో అక్కడనే కింద పడిపోయాడు అతని కాళ్ళ మీద బండరాయి వేయడంతో తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతచెందాడు మృతిని భార్య దేవి ఒక కూతురు తిరుపతమ్మ ఇద్దరు కుమారులు శివ, చరణ్, వున్నారు. ఆ సంఘటన స్థలాన్ని దేవరకొండ డిఎస్పి , నాంపల్లి సిఐ ,చింతపల్లి ఎస్ఐ వారి సిబ్బందితో కలిసి సందర్శించి దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి రాజు మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించారు. ఈ సంఘటన విషయమై దర్యాప్తు కొనసాగిస్తున్నామని సి.ఐ. నాంపల్లి , నవీన్ కుమార్ తెలిపారు.

## శివన్నగూడ రిజర్వాయర్ పనులు అడ్డగింత

**కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా భూ నిర్వాసితులకు న్యాయం జరిగేనా**

**ఎన్నికల హామీలలో భూ నిర్వాసితులకు న్యాయం చేస్తానన్న మాట ఇచ్చి తప్పిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**

**భూ నిర్వాసితులను పట్టించుకోని వైనం**

**కాంట్రాక్టర్ ఏ మంత్రి అయినా పరిష్కారం గాని భూ నిర్వాసితుల సమస్యలు**



మర్రిగూడ, మార్చి 23, జనం సాక్షి: మర్రిగూడ మండలంలోని శివన్నగూడ గ్రామంలో నిర్మిస్తున్న రిజర్వాయర్ పనులను శనివారం భూ నిర్వాసితులు అడ్డుకున్నారు, తమకు న్యాయంగా రావాల్సిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించిన పూర్తి నష్టపరిహారం చెల్లించాలని, పునరావాసం కల్పించాలని కోరారు, ఏండ్లు గడుస్తున్న తమకు రావాల్సిన పరిహారం ఇవ్వకుండా ఆఫీసులో చుట్టూ తిప్పుతున్నారని భూ నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు, రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యం కారణంగానే ఈ సమస్య ఏర్పడిందని, ఎన్నికలలో మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తాను ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నెల లోపల్ని పూర్తిస్థాయిలో భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తానని మాట ఇచ్చి ఇప్పుడు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు, స్వయంగా రిజర్వాయర్ కాంట్రాక్ట్ రాఘవ కన్స్ట్రక్షన్స్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ కు చెందినది అయినా భూ నిర్వాసితులను పట్టించుకోకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని, తమకు రావలసిన స్థాయి నష్టపరిహారం పునరావాసం కల్పించకుంటే పెద్ద సంఖ్యలో ఉద్యమిస్తామని వారు తెలిపారు, ఈ విషయంపై ఇరిగేషన్ అధికారులు పై స్థాయి అధికారులకు తెలిపి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

## బి టి పి ఎస్ లో భద్రత వారోత్సవాలు

మణుగూరు, మార్చి 23 (జనంసాక్షి): మణుగూరు లోని బీటీపీఎస్ లో భద్రతా వారోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. శనివారం సేఫ్టీ డి ఈ ఆనంద ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ బి. రాజగోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. బి టి పి ఎస్ కర్మాగారంలో అమలవుతున్న భద్రత ప్రమాణాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. భద్రత అనేది ఉద్యోగుల జీవన విధానం కావాలని సూచించారు. అనంతరం బి టి పి ఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న మాట్లాడుతూ... ఉద్యోగుల భద్రతకు సంస్థ అధిక ప్రాధాన్యతిస్తుందని పేర్కొన్నారు. జీరో ప్రమాదాల లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. భద్రత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, స్లోగన్ రైటింగ్, కార్టూన్ పోటీల్లోనే విజేతులకు బహుమతి ప్రధానం చేశారు. భద్రతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కర్మాగార సూపర్డెంట్ ఇంజనీర్లు రమణమూర్తి,పార్వతి, రమేష్ బాబు, ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ బాబురావు విజిలెన్స్ డిఎస్పి రమేష్ పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.



## బిజెపిలో చేరికలు..





ఇల్లందు మార్చి 23 (జనంసాక్షి) భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలో ఇల్లందు వాసవి క్లబ్ అధ్యక్షుడు పుల్లూరు సతీష్ కుమార్, కోశాధికారి సైఫా రాజశేఖర్ బిజెపి పార్టీలో చేరి కండువా కప్పుకున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ ఆధ్వర్యంలో ఈ శనివారం రోజు చేరికలు జరిగాయి. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్ర మోడీ పాలనకు, బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలకు ఆకర్షితులై నరేంద్ర మోడీ అడుగుజాడలో నడవాలని ఉద్దేశంతో అజ్మీర సీతారాం నాయక్ ఆధ్వర్యంలో భారత జనతా పార్టీ లో చేరినందుకు చాలా సంతోషిస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్ వెంట బిజెపి పట్టణ అధ్యక్షుడు కే సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి




బూర్గంపహాడ్ మార్చి 23 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక సిపిఎం కార్యాలయంలో భగత్ సింగ్ 93వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు భగత్సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ భగత్ సింగ్ 1931 మార్చి 23న ఉరితీయబడ్డారని, నాడు దేశం కోసం బ్రిటీషావాళ్లనే తరిమికొట్టిన గొప్ప దేశభక్తి ఉన్న నాయకుడు భగత్సింగ్ అని కొనియాడారు. మతోన్మాద శక్తులను దేశం నుంచి ఇంటికి పంపించాలని, దేశంలో ఉన్న ప్రజలందరూ లౌకికంగా లౌకికరాజ్యాన్ని కాపాడుకోవాలంటే దేశం కోసం పోరాడిన భగత్ను స్ఫూర్తిగా తీసుకుని మళ్లీ యువతరం ముందుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాపినేని సరోజిని, శ్యామల అజయ్కుమార్, బర్ల తిరుపతయ్య, కత్రి ప్రతాప్, నర్సింహారావు, ధర్మ, దాసు, సతీష్, వీరన్న, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలి..

## పరిశ్రమలలో పని చేసే కార్మికులకు కనీస వేతన సవరణ జీవోను విడుదల చేయాలి..

## నెమ్మది వెంకటేశ్వర్లు.. సిఐటియు జిల్లా కార్యదర్శి..

**తుంగతుర్తి మార్చి 23 (జనంసాక్షి):**
త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులంతా ఐక్యమై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించేందుకు సన్నద్ధం కావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు అన్నారు శనివారం మండల కేంద్రంలో సిఐటియు సమావేశంలో పాల్గొని మాట్లాడారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు కనీస వేతన సవరణ జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రము లో బీజేపీ అధికారంలోకి రాక ముందు, మెకిన్ ఇండియా, భేటీ బచ్చావో, నల్ల డబ్బు వెలికి తీసి ప్రతీ పేదల ఖాతాలో 15లక్షల రూపాయలు జమ చేస్తాననీ, వీదేశి వస్తువుల బహిష్కరణ,అవినీతి అంతం చేస్తాననీ బూటకపు వాగ్దానం చేసి అధికారము లోకి వచ్చిన మోది సర్కార్ అట్టి వాగ్దానాలను తుంగలో తొక్కారని విమర్శించారు. ప్రజల మధ్యన మత ప్రాతిపదికన చీల్చి మత ఘర్షణలను పెంచేందుకు ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా అధికారము లోకి వచ్చిన బిజేపి ప్రభుత్వము ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వసం చేసీ పురాతన మనుధర్మ చట్టాలను తెచ్చేందుకు సన్నాహాలు మోదీ చేస్తున్నారని విమర్శించారు. మోడీ ప్రధానమంత్రి అయ్యాకా20 కోట్ల మంది కార్మికులు ఉపాధి కోల్పోయారని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 20కోట్ల మంధి సంగటీత హమాలీ వర్కర్స్ మోదీ వచ్చిన తర్వాత ఉపాధి కోల్పోయారని విమర్శించారు. గత తెలంగాణ రాష్ట్ ప్రభుత్వము పది సంవత్సరాల క్రితం నుండీ షెడ్యూల్ పరిశ్రమల లలో పని చేస్తున్న లక్షల మంది కార్మికులను చాలీ చాలని వేతనాలు చెల్లిస్తుండడంతో అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయాని అన్నారు. వారికి ఐదు ఏండ్లకోక సారి వేతన సవరణ జీవోను విడుదల చేయక పోవడం వల్ల కోట్లాది రూపాయల వరకు ఈ పదేళ్లలో కార్మికులు నష్ట పోయారని వాపోయారు. దేశంలో ఎగుమతి దిగుమతి చేసే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలనీ ఏప్రిల్ మొదటి వారంలో హమాలి సంక్షేమ బోర్డు సాధన కోసం పోరు జాత కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికోసం 23మండలాలు, ఐదు మున్సిపల్ పట్టణాలు సంక్షేమ బోర్డు సాధన జాత తిరుగుతూ 50వేల మంది హమాలీ లను ప్రత్యక్షంగా కలువలు ఉన్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాల తో పాటు పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని నెమ్మాది కోరారు ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అధ్యక్షా వహించగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు శ్రామిక మహిళా కన్వీనర్ చెరుకు యాక లక్ష్మీ,, వజ్జె సైధయ్య, అవిలయ్య, బాబు, సింగిల్ రావు,యాదగిరి,వెంకటేశ్వర్లు, వెంకన్న, జానికి రాములు తదితరులు పాల్గొన్నారు..





## ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ అధ్వర్యంలో
## భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల కు ఘన నివాళి

నేరేడుచర్ల (జనంసాక్షి)
భారత స్వాతంత్ర పోరాట స్ఫూర్తి ప్రదాత లైన సర్దార్ భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ లకు ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శనివారం నేరేడుచర్ల మండల కేంద్రంలో వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం నూనూగు మీసాల యవ్వన దశలోనే ఉరి కొయ్యను ముద్దాడిన అమరవీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లని, వారి త్యాగాలను మర్చిపోలేమన్నారు.అల్లూరి సీతారామరాజు,సుభాష్ చంద్రబోస్ లాంటి వీరులు చేసిన వీరోచిత పోరాటాల వల్లనే దేశానికి స్వాతంత్ర%శీ% సిద్ధించిందని,వారి త్యాగాలు అజరామరం అని అన్నారు. కుల,మత రహిత, సమసమాజాన్ని నిర్మించేందుకు ముందుకు రావాలని అదే వారికి ఇచ్చే ఘన నివాళి అని అన్నారు.కార్యక్రమంలో నేరేడుచర్ల పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్రరాజు వెంకట్, బెల్లంకొండ గోవిందు గౌడ్, కుంటి గొర్ల శ్రీకాంత్, మొగరాల శ్రీను,ఎర్ర నాగ శేఖర్,చిలక రాజు జానయ్య,మన్నెం జగ్గారావు సైదులు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి:అజ్మీర సీతారాం నాయక్..

ఇల్లందు. మార్చి 23 (జనం సాక్షి న్యూస్)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఈ శనివారం ఇల్లందు బిజెపి కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశం లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అజ్మీర సీతారాం నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారాం నాయక్ మాట్లాడుతూ..మహబూబాబాద్ స్థానం నుండి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు నాకు వేసి గెలిపించాలని కోరారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్న కారణంగా నరేంద్ర మోదీ ప్రవేశపెట్టి పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చూస్తానని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ఏర్పడిన నూతన ములుగు జిల్లా చారిత్రాత్మక రామప్ప దేవాలయం నిలయమైన వెంకటాపూర్ మండలంలోని అటవీ ప్రాంతం మారుమూల చిన్న లంబాడి బంజారా గిరిజన తండాలో అజ్మీర లచ్చు మంగి భాయ్ అను దంపతులకు నేను జన్మించానని, అక్షరమాల అంటే ఏమిటో తెలియని చిన్న మారుమూల తండా నుండి సౌకర్యాలు లేని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లంబాడి జ్యోతి బిడ్డగా ఉన్నత పరిశోధక విద్యలో సైన్స్ విభాగం నందు వృక్షశాస్త్రంలో తొలి పీహెచ్డీ డాక్టరేట్ పట్టా పొంది ఉన్నానని తెలిపారు. 2001లో కాకతీయ విశ్వవిద్యాలయానికి ప్రొఫెసర్గా నియమించబడినని, ఆచార్య నాయక్ ప్రతిభను పసిగట్టిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిని కాకతీయ విశ్వవిద్యాలయానికి పాలకమండలి సభ్యులుగా నియమించారు. అతి తక్కువ కాలంలోనే 16 పరిశోధక పత్రాలు ప్రచురించి విద్యార్థులకు డాక్టరేట్లను ప్రధానం చేయించిన ఘనత నాకే దక్కిందన్నారు. యునైటెడ్ స్టేట్ ఆఫ్ అమెరికా, నేపాల్, థాయ్ లాండ్, బంగ్లాదేశ్, యురేషియా, దేశాలలో సదస్సులు కాన్ఫరెన్స్లో పాల్గొని పరిశోధన పత్రాలను సమర్పించానన్నారు. ఈ కార్యక్రమంలో నూకల వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి,బీజేపీ నియోజక వర్గం కన్వీనర్ బాలగాని గోపికృష్ణ, పట్టణ అధ్యక్షులు కె సంజీవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, బాలాజీ, రామచందర్, భూక్య శ్రీను, రామ్ రెడ్డి కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# సోలార్ కార్మికుల సమస్యలు పరిష్కరించండీ..

## సింగరేణి కి సీఐటీయూ వినతి..

ఇల్లందు మార్చి 23 (జనంసాక్షి )
భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ఇల్లందు సింగరేణి సంస్థ కు చెందిన సోలార్ విద్యుత్ ప్లాంట్ ను బీ హెచ్ ఈ ఎల్ కు కాంట్రాక్టు ఇచ్చింది. బీ హెచ్ ఈ ఎల్ సోలారీస్ ఎలక్ట్రికల్ సర్వీస్ కు సబ్ కాంట్రాక్టు కు ఇచ్చింది.దీనివల్ల కార్మికులకు తక్కువ వేతనాలు ఇస్తూ పనిగంటలు పెంచుతున్నారు. కనీస వేతనాకు కోల్ ఇండియా, సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చే లాగ ఇవ్వాలని,8గంటల పని విధానాన్ని అమలు చేయాలని, సెక్యూరిటీ సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో రీజనల్ లేబర్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. సోలారీస్ సంస్థ చర్చలు జరుపుతామని అన్నారు.కావున ఆ చర్చలు సింగరేణి జీ ఎం గారి సమక్షం జరుపాలని సీఐటీయూ యూనియన్ ఇల్లందు కమిటీ అధ్వర్యంలో సింగరేణి ఎస్ ఓ టు జీ ఎం మల్లయ్య గారికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, సోలార్ కార్మిక నాయకులు ప్రేమ్ సింగ్,శంకర్,ఉపేందర్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# అమరుల త్యాగాలే నేటి దేశ నిర్మాణానికి పునాదులు..

## కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పోలారపు పద్మ..

ఇల్లందు మార్చ్ 23 (జనం సాక్షి న్యూస్)
భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు చరిత్ర శాఖ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతిని అమరవీరుల దినంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పోలారపు పద్మ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాల విముక్తి కోసం దేశంలో ఎందరో యువకులు ప్రాణ త్యాగం చేశారని అటువంటి వారిలో తమదైన ముద్ర వేసినటువంటి వ్యక్తులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవు లని వారి మరణాంతరం దేశంలో యువత, జాతీయ నాయకులు బ్రిటిష్ వారి పట్ల మరింత తీవ్ర వ్యతిరేకతను ప్రదర్శిస్తూ దేశం నుండి బ్రిటిష్ వారిని వెళ్లగొట్టడానికి అనేక రూపాలలో చేసిన పోరాటాల ఫలితంగా స్వాతంత్రం వచ్చినదని అమరుల త్యాగాల ఫలితమే దేశ నిర్మాణానికి పునాదులుగా మిగిలాయని అమరుల యొక్క సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమం నిర్వాహకులు జి శేఖర్, టి . రాజు ,వైస్ ప్రిన్సిపల్ ఎస్. బిందుశ్రీ ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ కె. కిరణ్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం కన్వీనర్ టి.రాజు, బి . చెంచురత్నయ్య బి.సరిత, టి .సురేందర్ , యం.రాజు, యస్ తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లందు ఏరియా వర్క్ షాప్ నూతన కమిటీ ఎన్నిక..

## ఫిట్ కార్యదర్శిగా పి యుగంధర్ ఎన్నిక..

ఇల్లందు మార్చి 23 (జనం సాక్షి న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరిస్ వర్కర్స్ యునియన్ ఆద్వర్యంలో ఇల్లందు ఏరియా వర్క్ షాప్ ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని, పిట్ సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ లను డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె సారయ్య బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ లు ఇల్లందు ఏరియా వర్క్ షాప్ డివైజిఎం శేఖర్ బాబుని మర్యాద పూర్వకంగా కలిసి నూతన కమిటీ ని పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వర్క్ షాప్ నందు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు.. నూతనంగా ఎన్నికైన కమిటికి శుభాకాంక్షలు తెలిపారు కమిటీ కార్మికుల సమస్యలపై నిత్యం స్పందించాలని భాద్యతాయుతంగ పనిచేయాలని వారు సూచించారు ఏరియా వర్క్ షాప్ నూతన ఫిట్ కార్యదర్శిగా పి యుగంధర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఫిట్ సహయ కార్యదర్శి మాషం భూషణమ్,సహయ కార్యదర్శి ఎస్ ధర్మయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శులు గా టి మంగపతి,సిహెచ్ఆర్ఎల్ రావు లతొ పాటు పదకొండు మంది పిట్ డెలిగెట్స్ ను ఎన్నుకునట్లు వారు తెలిపారు ఈకార్యక్రమంలో ఎమ్ శ్రీనివాసులు, సాల్మన్,విశ్వనాథం, వెంకట్ రెడ్డి, సిహెచ్ పి పిట్ కార్యదర్శి నూనె శ్రీనివాస్, దాట్ల శ్రీకాంత్, దాట్ల వేంకటేశ్వర్లు,బట్టు రవి,అజ్మీరా సోని,భద్రమ్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో మతోన్మాద శక్తులను ఓడిద్దాం

## నిరుద్యోగులను మోసం చేసిన మోడీని ఈ ఎన్నికల్లో ఓడిద్దాం



ఆత్మకూర్ (ఎం) మార్చి 23 (జనంసాక్షి)
భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతిని పురస్కరించుకుని ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో ఆత్మకూర్ మండల కేంద్రం లో వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు పాల్గొని మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదని 12ఏళ్ళ అతి చిన్న వయసులోనే స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని 23 ఏళ్ళ యువప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించి ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచి దేశ భక్తిని రగిలించిన సమరయోధుడు విప్లవ మూర్తి భగత్ సింగ్ అని వారు కొనియాడారు 1907 సెప్టెంబర్ 28న జన్మించిన భగత్ సింగ్ 23 ఏళ్ళ చిరు ప్రాయంలోనే 1931 మార్చ్ 23న తన సహచరులు రాజ్ గురు సుఖ్ దేవ్ లతో కలిపి ఉరితీయబడ్డారని భారత స్వాతంత్ర ఉద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావ శీల విప్లవకారులలో భగత్ సింగ్ అగ్రగణ్యుడని ఈ కారణంగానే షాహీద్ గా దేశ ప్రజలు కొనియాడారని వారు గుర్తు చేశారు ప్రజలలో మతాన్ని పెంచే ధోరణలుని భగత్ సింగ్ వ్యతిరేకించారని గుర్తు చేశారు అన్ని రకాల మతోన్మాదాలను పూర్తిగా తిరస్కరించిన భగత్ సింగ్ తాను పుట్టిన సిక్కు మతంలోని మతోన్మాద శక్తులను సైతం నిర్మోహమాటంగా వ్యతిరేకించారని ఏ మతంలో నెలకొన్న మతోన్మాద ధోరణులైనా ప్రజల ఐక్యతను నిర్వీర్యపరచి బ్రిటీష్ సామ్రాజ్యానికి సహకరించేవేనంటూ నిష్కర్షగా వాటి అన్నిటిని వ్యతిరేకించిన ధీశాలి భగత్ అని వారు ప్రజల ఐక్యతను చీల్చే మతోన్మాద రాజకీయాలు నేడు దేశంలో విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని ధ్వజమెత్తారు స్వాతంత్ర ఉద్యమ కాలంలోనైనా నేటి కాలంలో నైనా అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చి దోపిడీదారులకు ఉపకరించే దేశద్రోహ కర్తవ్యాన్నే మతోన్మాత శక్తులు నెరవేరుస్తున్నాయని ఉద్ఘాటించారు దేశ స్వాతంత్ర సముపార్జన ధ్యేయంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్ స్వాతంత్ర్యం అనంతరం కుల మతాలకు అతీతంగా ధనిక పేద తారతమ్యాలు లేని అవినీతి రహిత సమసమాజ స్థాపన కలలు కన్నాడని వారు అన్నారు మతోన్మాత ముక్త భారతం సాధించడానికి భగత్ ఆలోచనలు ఆయన చూపిన కార్యచరణ మనకు తరగని స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఓడించడమే భగత్ సింగ్ కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి అని వారు తెలిపారు ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మహ్మద్ నయీమ్ మాట్లాడుతూ పరాయి పాలకులను దేశం నుండి తరిమి కొట్టే మహోన్నత పోరాటంలో పాల్గొనడంతోపాటు, దేశ యువకులందరు సామాజిక ఆర్థిక మత విషయాలలో సైతం సమగ్ర శాస్త్రీయ దృక్పధాన్ని పెంపొందించుకొని గతకాలపు భావాలకు పాతరేసి మార్పువైపు ఉద్యమించాలని భగత్ సింగ్ పిలుపునిచ్చారన్నారు ఆ విప్లవకర భావాలను తాను స్వయంగా ఆచరించి దేశ యువతకు మార్గదర్శిగా నిలిచాడన్నారు నేటి భారతంలో రాజకీయ సామాజిక సాంస్కృతిక రంగాల్లో మతోన్మాద శక్తులు విజృంభించి స్వైరవిహారం చేస్తున్న దృశ్యాన్ని మనం చూస్తున్నామని నాడు దేశ భవిష్యత్తు కోసం ప్రజల ఐక్యత కోసం నిరంతరం తపించిన భగత్ మతోన్మాద శక్తుల కారణంగా దేశానికి కలిగే ప్రమాదం గురించి వివరిస్తూ చేసిన హెచ్చరిక వాటిపట్ల తీసుకున్న వైఖరి నేడు మనకు సరైన దారిని చూపిస్తున్నాయన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జల్ది రాములు మండల సహాయ కార్యదర్శి మారుపాక వెంకటేష్ అంబోజు రాములు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

**- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్ వర్మ**




సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): భగత్ సింగ్ స్ఫూర్తితో సమస్యలపై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. శనివారం భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భగత్ సింగ్ గొప్ప విప్లవకారుడు మాత్రమే కాదని గొప్ప అధ్యయనశీలి అని కొనియాడారు. 23 సంవత్సరాల వయసులోనే దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాన్ని తృణంగా ఇచ్చారని అన్నారు. ఆయన రచనలను, చరిత్రను ప్రతి ఒక్కరూ అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అసమానతలపై తిరుగుబాటు చేసిన భగత్ సింగ్ స్ఫూర్తితో నేడు సమాజంలో జరుగుతున్న కుల,మత,ప్రాంతీయ భేదాలపై ప్రజల తిరుగుబాటు చేయాలన్నారు. చరిత్రను వక్రీకరిస్తూ నూతన జాతీయ విద్యా విధానం పేరుతో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహనీయుల చరిత్రను పాఠ్యాంశాల్లో తొలగిస్తుందని, భగత్ సింగ్ చరిత్రను పాఠ్యాంశాలుగా ప్రతి తరగతిలో పొందుపరచాలన్నారు. గల్లి స్థాయిలో కూడా త్యాగం చేయని వారిని ఢిల్లీ స్థాయిలో ప్రభుత్వాలు కొనియాడుతున్నాయని, కానీ గొప్ప దేశభక్తుడు , స్వాతంత్ర సమరయోధుడు విప్లవకారుడైన భగత్ సింగ్ జయంతి వర్ధంతి ఉత్సవాలను ప్రభుత్వ అధికారికంగా నిర్వహించకపోవడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆలోచన చేసి భగత్ సింగ్ జయంతి, వర్ధంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అక్కినపల్లి వినయ్, తాళ్ల వినయ్, తండా రమేష్, అఖిల్, గోపి, మంజునాథ్, నరేష్, త్రివేణి, భార్గవి, సౌజన్య, అనూష తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాద విధానాలపై ఉద్యమించాలి

**-సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): విప్లవ యువకిశోరం భగత్ సింగ్ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలపై ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం భగత్ సింగ్ 93 వ వర్ధంతి సందర్భంగా ఎంవిఎన్ భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం, మూఢనమ్మకాల బంధనాల నుండి ప్రజలు తామంతట తాము విముక్తి కావాలని దేశ ప్రగతికి అంధవిశ్వాసాలు, మతమౌఢ్యము ఓ పెద్ద అడ్డంకిగా తయారయ్యాయని అన్నారు. నేడు దేశ పరిస్థితిని చూస్తే భగత్‌సింగ్ ఆనాడు చేసిన వ్యాఖ్యల వెనుక ఆవేదన ఎంత సరైందో అర్థమవుతుందన్నారు. దేశానికి పొంచి ఉన్న మతతత్వ ప్రమాదాన్ని, తొంబైయేండ్ల క్రితమే భగత్‌సింగ్ గుర్తించగలిగాడని అన్నారు. స్వాతంత్రోద్యమ పోరాటంలో విప్లవకారునిగా త్యాగం,ధైర్య సాహసాలకు మారుపేరుగా,దేశం గర్వించదగ్గ గొప్ప దేశభక్తుడు భగత్‌సింగ్ అని అన్నారు. బ్రిటిష్ వలసవాద సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడుతూ,దేశవిముక్తి కోసం నవ్వుతూ ఉరికంబమెక్కిన అసమాన స్వాతంత్ర్య పోరాట యోధుడు భగత్‌సింగ్ అని పేర్కొన్నార. లౌకిక భారతదేశాన్ని మత రాజ్యంగా మార్చి ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించి బిజెపి పాలన కొనసాగిస్తుందన్నరు. మరోసారి బీజేపీ అధికారం చేపడితే దేశానికి,దేశ ప్రజలకే కాదు ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి ప్రమాదమని అన్నారు. భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌ల పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జె.నరసింహారావు, దేవర వెంకటరెడ్డి,చినపంగి నరసయ్య, దనియాకుల శ్రీకాంత్, చందా చంద్రయ్య,వజ్జె శ్రీనివాస్, సాయికుమార్, స్టాలిన్ రెడ్డి, జూలకంటి విజయలక్ష్మి, పిండిగ నాగమణి,బచ్చలకూరి స్వరాజ్యం,వీరబోయిన వెంకన్న, మామిడి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం , స్వస్థ క్యాన్సర్ కేర్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు

మర్రిగూడ, మార్చి 23, జనం సాక్షి: మర్రిగూడ మండలంలోని కుదబక్షపల్లి గ్రామంలో తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం మరియు స్వస్థ క్యాన్సర్ కేర్ వారి ఆధ్వర్యంలో కీర్తిశేషులు పాశం నారాయణరెడ్డి మోహనమ్మ గార్ల జ్ఞాపకార్థం పసునూరు ప్రదీప్ రెడ్డి ఈ కార్యక్రమంలో నిర్వహించారు, మహిళలకు నోటి, రొమ్ము మరియు గర్భాశయ క్యాన్సర్ కు సంబంధించి ఉచితంగా పరీక్షలు చేసి అదేవిధంగా బీపీ షుగర్ మొదలగు వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో డాక్టర్ చతుర్వేది, డాక్టర్ వెంకటరావు మరియు వైద్య బృందం స్థానిక ఏఎన్ఎం సునీత, ఆశా వర్కర్లు పద్మ,జయమ్మ, బొడ్డుపల్లి సైదులు, మహేందర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెంచిన టెట్ ఫీజును తక్షణమే తగ్గించాలి

**మట్టిపల్లి వెంకట్... బి ఆర్ ఎస్ నాయకుడు**



తుంగతుర్తి మార్చి 23 (జనం సాక్షి)
రాష్ట్ర ప్రభుత్వం పెంచిన టెట్ ఫీజును తక్షణమే తగ్గించాలని %దీ=ా% నేత మట్టిపల్లి వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం ఆయన మండల కేంద్రం లో విలేకరులతో మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం ఫీజు టెట్ లో ఒక పేపర్ 200, రెండవ పేపర్ రాస్తే 300 వుండేదని కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 1000రూపాయలు రెండవ పేపర్ రాస్తే 2000 రూపాయలు పెంచడం వల్ల పేద మధ్య తరగతి విద్యార్థుల పై పెను బారం మోపడం దుర్మార్గమని ఆయన అన్నారు. అదే విధంగా కేవలం 11జిల్లా లోనే పరీక్ష కేంద్రాలను నిర్వహిస్తా మనడం సరైంది కాదని అన్నారు.,అలా నిర్వహించడం వల్ల విద్యార్థులకు బారం మరింత పడుతుందని తక్షణమే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని 33జిల్లా లో పరీక్ష ను నిర్వహించాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిరుద్యోగులతో చెలగాటాలు ఆడవద్దని అన్నారు. పెంచిన ఫీజుల ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో అభ్యర్థుల తో కలిసి ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షేక్ శాబుద్దిన్,కుంట మధు,పరాల సతీష్ మల్లేష్,కోమరమల్లు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో అప్రజాస్వామిక పాలన

# కొనసాగిస్తున్న కేంద్ర ప్రభుత్వం

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీని పీఎం మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందని,కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలను ఎండగట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికలవేళ దేశంలో ప్రతిపక్ష పార్టీలపై జరుగుతున్న దాడులను,అరెస్టులను నిరసిస్తూ శనివారం సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంల కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో ప్రతిపక్ష పార్టీల నాయకులపై ఈడి,సిబిఐల పేరుతో దాడులు కొనసాగించడం సరికాదన్నారు. పీఎం మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఏర్పడ్డ ఇండియా కూటమిని విచ్ఛిన్నం చేయడం కోసం ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. తమ సొంత పార్టీలో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై విచారణ జరపకుండా కుట్రపూరితంగా ప్రతిపక్ష పార్టీలపై ఇలాంటి దాడులకు పాల్పడటం, అరెస్టులు చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు ఎలుగురి గోవిందు, నరసింహారావు, దేవరం వెంకటరెడ్డి,చినపంగి నరసయ్య, ధనియాకుల శ్రీకాంత్, చందా చంద్రయ్య, వజ్జె శ్రీనివాస్, సాయికుమార్,దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి,జూలకంటి విజయలక్ష్మి, పిండిగ నాగమణి,బచ్చలకూరి స్వరాజ్యం,




వీరబోయిన వెంకన్న మామిడి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలి జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- టీఎస్ జెప రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి**



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): రాష్ట్రవ్యాప్తంగా అన్ని సౌకర్యాలతో కూడిన ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలని, రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.శనివారం జర్నలిస్ట్ డిమాండ్స్ డే సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ఏఓ సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.అనంతరం యాదగిరి మాట్లాడుతూ ఎటువంటి వేతనాలు లేకుండా 24 గంటలు ప్రజలకు ప్రభుత్వానికి ఉచితంగా సేవ చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు అందరికీ హెల్త్ కార్డులు, పోలీస్ భరోసా కార్డులు ఇవ్వాలన్నారు. ప్రతి జర్నలిస్టుకు ప్రతిరోజు ఉచితంగా లీటర్ పెట్రోల్, ఏడాదికి నాలుగు గ్యాస్ సిలిండర్లు,ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు నిలువ నీడ లేని పరిస్థితి ఉందన్నారు.జిల్లా కేంద్రంలోని పాత మార్కెట్ యార్డులో గల మిర్చి యార్డులో 500 గజాల స్థలం కేటాయించి అన్ని రకాల సౌకర్యాలతో జర్నలిస్టు భవనాన్ని నిర్మించాలని కోరారు.అనంతరం టియుడబ్ల్యూజె ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఖమ్మం రోడ్డులో నిర్వహిస్తున్న కార్యక్రమానికి మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చిలకల చిరంజీవి, సూర్యాపేట నియోజకవర్గ, పట్టణ కమిటీ సభ్యులు తప్సి అనిల్, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**జర్నలిస్టుల పట్ల మొండివైఖరిని విడనాడాలి-టియుడబ్ల్యూజె ఐజెయు జిల్లా కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ**





సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): మీడియా రంగాన్ని కేంద్ర ప్రభుత్వం నానాటికి నిర్వీర్యం చేస్తుందని, జర్నలిస్టుల పట్ల కేంద్రం అనుసరిస్తున్న మొండివైఖరిని విడనాడాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐజేయు) జిల్లా కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ అన్నారు.ఆ సంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం షాహిద్ భగత్ సింగ్, శివరాం రాజ గురు, సుఖదేవ్ అమరత్వం పొందిన సందర్భంగా వారి వర్ధంతిని పురస్కరించుకొని చేపట్టిన దేశవ్యాప్త ఆందోళన, నిరసన కార్యక్రమాల డిమాండ్స్ డే పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జర్నలిస్టులు ఆందోళన నిర్వహించి,నిరసన వ్యక్తం చేసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బంటు కృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం విషయంలో కేంద్రం ద్వంద వైఖరిని ప్రదర్శిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సామాన్యులు, పేద ప్రజల పట్ల అనేక కథనాలు రాసి సమస్యలను పరిష్కరించడంలో సాయం అందిస్తున్న జర్నలిస్టులు నిత్యం సమస్యల సుడిగుండంలో కాలిపోతున్నారని వాపోయారు.బ్రిటీష్ పాలన నుండి దాస్య శృంఖలాలను తెంచి దేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందించాలనే తపన, కసితో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా భావించి, బ్రిటీష్ అధికారులను ఎదిరించి పార్లమెంటులోనే బాంబులు వేసి, ప్రాణాలను బలిపెట్టి అసువులు బాసి అమరత్వం పొందిన భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ స్వేచ్ఛ కోసం చేసిన త్యాగం నేటికీ ఏనాటికి మరువరానిదని కొనియాడారు.స్వాతంత్రం పొంది స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్నా ఇంకా జర్నలిస్టులు సంక్షేమం, హక్కుల విషయంలో కేంద్రంతో కొట్లాడాల్సి రావడం మీడియా రంగం పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షపూరిత ధోరణికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు బత్తుల మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి రెబ్బ విజయకుమార్, జిల్లా ప్రెస్ క్లబ్ కోశాధికారి తల్లాడ చందన్, జిల్లా ఉపాధ్యక్షులు దేవరశెట్టి వేణుమాధవ్, వల్లపట్ల రవీందర్, షేక్ రషీద్, ఉయ్యాల నరసయ్య పల్లె మణిబాబు, రమేష్, నజీర్ జహీర్, రామచంద్ర రాజు, వల్దాస్ ప్రవీణ్ కుమార్, నకిరేకంటి సైదులు, వెంకటేష్, విక్రమ్ నాయక్, కంఠం గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ఆధ్వర్యంలో ధూపాటి శ్యాంబాబు,దుర్గం బాలు, తాప్సి అనిల్, చిలుకల చిరంజీవి, ప్రభు కుమార్, వెంకట్ గౌడ్ ఈ నిరసన కార్యక్రమానికి హాజరై మద్దతు తెలిపారు.

# జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు ఎక్కువ చేపట్టాలి ఓటు ఆవశ్యకతపై అవగాహన పెంచాలి

**వాల్ పోస్టర్లు ఫ్లెక్సీలను ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్ లత**




సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు ఎక్కువ చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత అన్నారు.శనివారం కలెక్టరేట్ లో స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఓటు ఆవశ్యకత వాల్ పోస్టర్, ఫ్లెక్సీ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఆదిశగా సంబంధిత అధికారులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు బ్యాంక్ లావాదేవీల మానిటరింగ్ సెల్ ను ఎల్డిఎం బాపూజీ, జడ్పీ సిఈఓ అప్పారావు, డిఆర్డిఓ పిడి మధుసూదన రాజుతో కలసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ సుదర్శన్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి :గాదె గిరిధర్ రావు



కొండమల్లేపల్లి మార్చి 23 జనం సాక్షి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం టియుడబ్ల్యూజె ఐజెయు దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు గాదె గిరిధర్ రావు ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తూ మీడియా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నేడు షహీద్ భగత్ సింగ్ వర్ధంతి రోజైన వర్కింగ్ జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా గాదె గిరిధర్ రావు మాట్లాడుతూ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయూ ఆధ్వర్యంలో జర్నలిస్టు డే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ మీడియా కమిషన్ కు రాజ్యాంగ భద్రత కల్పించాలని జర్నలిస్టులు మీడియా సంస్థల భద్రత కోసం ప్రత్యేక జాతీయ శాసనాన్ని రూపొందించాలని భారత ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా పరిగణిస్తున్న జర్నలిస్టులకు స్వేచ్ఛను కల్పించాలని జర్నలిస్టుల భద్రత రక్షణ మీడియా స్వేచ్ఛ కోసం కేంద్ర ప్రభుత్వం వెంటనే చట్టాన్ని తీసుకురావాలని వర్కింగ్ జర్నలిస్టులు నాన్ వర్కింగ్ జర్నలిస్టుల కోసం వేజ్ బోర్డును ఏర్పాటు చేయాలని జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వొచ్చంటూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన విషయాన్ని గుర్తు చేశారు గత 35 ఏళ్లుగా అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వలేదని చెప్పారు ప్రైవేటు పాఠశాలలు,కళాశాలలో జర్నలిస్టుల పిల్లలకు విద్యాబోధనలో 50 శాతం రాయితీ ఇవ్వాలని కోరారు జర్నలిస్టుల సమస్యలకు సంబంధించి హామీలు అమలు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టులకు రైల్వే ప్రయాణంలో 50 శాతం సబ్సిడీపై పాసులు ఇవ్వాలని గతంలో ఇచ్చిన రైల్వే పాస్ లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా అణచివేతకు గురి చేస్తున్నారని ఆరోపించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా చొరవ తీసుకుని జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు ఈ కార్యక్రమంలో సయ్యద్ పాషా, బొమ్ము వెంకటరమణ యాదవ్, వెంకటేశ్వర్లు, బూడిద శ్రీనివాస్ యాదవ్, చిలువేరు శ్రీధర్, ఖాజా మొహినూద్దీన్, పెద్దిశెట్టి మహేందర్, భూతరాజు ఆంజనేయులు, చేపూరి కార్తీక్, ఆడెపు సతీష్, పోదిల శేఖర్, కొర్ర నాగరాజు నాయక్, తోటపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

# షీ టీమ్స్ సైబర్ నేరాలపై అవగాహన




సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణ పీఎస్ పరిధిలోని 60 ఫీట్ల రోడ్డులో గల జయ పాఠశాలలో శనివారం జిల్లా షీ టీమ్స్, పోలీస్ కళా బృందం అధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మహిళలు, విద్యార్థుల రక్షణ, చట్టాలు, విద్యా విధానాలు, సమస్యలను అధిగమించడం, సోషల్ మీడియా, ఇంటర్నెట్ సద్వినియోగం లాంటి అంశాలపై అవగాహన కల్పించారు.విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి లక్ష్యాలను చేరుకోవాలని, లక్ష్యం కోసం కృషి చేయాలని సూర్యాపేట టూ టౌన్ ఎస్ఐ మహేంద్ర నాథ్ అన్నారు.సూర్యాపేట షీ టీమ్స్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆధ్వర్యంలో మహిళల రక్షణ కొరకు పటిష్టంగా పని చేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు సమస్యలు ఉంటే అధ్యాపకులు, ఉపాధ్యాయుల దృష్టికి, అధికారుల దృష్టి తీసుకురావాలన్నారు. మానసిక దైర్యం కలిగి ఉండాలని, అనుకూల, ప్రతికూల సమయాల్లో స్పందించేలా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. తల్లిదండ్రుల కోరికలను, కలలను నెరవేర్చాల్సి బాధ్యత పిల్లలపై ఉందని గుర్తు చేశారు.ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురు కావద్దని సూచించారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దని, ఇతరులు ఆశ చూపితే వారి ఆకర్షితులు కావద్దని అన్నారు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని సూచించారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు.వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని అన్నారు.పోలీస్ కళా బృందం వారు సాంస్కృతిక, జానపద కార్యక్రమాలతో సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం నందు పాఠశాల కరస్పాండెంట్ వేణుగోపాల్, పాఠశాల డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, సూర్యాపేట షీ టీం హెడ్ కానిస్టేబుల్స్ జాఫర్, యల్లారెడ్డి, శివరాం, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపి,చారి, క్రిష్ణ, గరులింగం,నాగార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దాతలకోసం ఎదురు చూపులు

## ఆటో డ్రైవర్ ఆశీర్వాదం



కల్లూరు,మార్చి 23(జనంసాక్షి) ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, చంద్రుపట్ల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఆటో డ్రైవర్ ఇనపనూరి ఆశీర్వాదం గత కొంత కాలంగా తీవ్రమైన ఊపిరితిత్తుల సమస్యతో ఇబ్బందులు పడుతూ ఆర్థికంగా నలిగిపోతున్నారు, ఇనపనూరి ఆశీర్వదంకు భార్య వెంకటమ్మ, కుమారులు గణేష్, మహీంద్రా లు ఉన్నారు.రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి లో ఉన్నారు.కుటుంబ సభ్యులు అందరూ తనపైనే ఆధారపడి జీవిస్తున్నారు.దయగలవారు వారిని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని బాధాతప్తహృదయం తో దాతలను వేడుకుంటున్నాడు.

**ఆశీర్వాదం ఫోన్ నంబర్ 9848603332.**



**జనగామ బీఆర్ఎస్ హాజరైన సమావేశానికి కారేపల్లి నాయకులు**

కారేపల్లి, మార్చి23(జనంసాక్షి) : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన జనగామలో పట్టభద్రుల ఎన్నిక సన్నాహక సమావేశానికి శనివారం కారేపల్లి మండల నాయకులు హాజరైనారు. వైరా నియోజవర్గ మీడియా ఇంచార్జీ ఎస్కే.గౌసుద్దీన్ ఆధ్వర్యంలో నాయకులు జనగామ సమావేశంకు హాజరైనారు. ఈ సమావేశంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఏనగుల రాకేష్ రెడ్డిలు పాల్గన్ని కార్యకర్తలు దిశానిర్దేశం చేశారని గౌసుద్దీన్ తెలిపారు. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. ఈసమావేశానికి అజ్మీర నరసింహ(రైలు) భూక్యా నరసింహ, దారావత్ వికాస్, బానోత్ రాజేష్,దేవరాజు తదితరులు హాజరైనారు.

# పారిశుధ్యంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి..

**– డంపింగ్ యార్డు, పల్లెప్రకృతివనం, నర్సరీ, వైకుంఠధామం ఆకస్మిక తనిఖీ.**

**– ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్..**



బూర్గంపహాడ్ మార్చి 23 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం పారిశ్రామిక ప్రాంతమైన సారపాక పరిధిలో పారిశుధ్యంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని భద్రాచలం ఐటీడీఏ పీవో, పంచాయతీ ప్రత్యేకాధికారి ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. శనివారం సారపాకలో పంచాయతీ కార్యాలయం, డంపింగ్ యార్డు, పల్లెప్రకృతివనం, నర్సరీ, వైకుంఠదామాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో వార్డుల్లో సేకరించే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డంపింగ్యార్డుల్లో వేసేలా సిబ్బంది చర్యలు చేపట్టేలా అధికారులు చూడాలన్నారు. ఎంతో ప్రసిద్ధి చెందిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి సారపాక మీదుగా వేలాదిగా భక్తులు వస్తుంటారని, ఈ నేపథ్యంలో పంచాయతీ పరిధిలో ఎక్కడ కూడా చెత్తాచెదారం కనిపించవద్దని, ఎప్పటికప్పుడు చెత్తాచెదారం లేకుండా సిబ్బంది సేకరించిన చెత్తను డంపింగ్యార్డుకు తరలించాలన్నారు. ప్రస్తుతం ఉన్న డంపింగ్యార్డు సరిపోకపోతే కొత్తగా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈవోను ఆదేశించారు. అనంతరం పంచాయతీ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తొలుత పల్లెప్రకృతివనం, నర్సరీ, వైకుంఠదామాలను పరిశీలించి పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. విధుల్లో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతిరోజూ వార్డుల్లో డ్రైనేజీలను శుభ్రం చేయాలని, దోమలు వ్యాప్తిచెందకుండా ఫాగింగ్ చేయించాలన్నారు. నర్సరీ, పల్లెప్రకృతివనాల్లో మొక్కలను సంరక్షించే బాధ్యత చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో కంది మహేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలపై సెక్టార్ అధికారులతో అదనపు కలెక్టర్ సత్య ప్రసాద్ సమీక్ష

వైరా,మార్చి23(జనంసాక్షి)



ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో మే నెలలో జరిగే పార్లమెంట్ ఎన్నికలపై సెక్టార్ అధికారులతో అదనపు కలెక్టర్ సత్య ప్రసాద్ సమీక్షా సమావేశం. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రిటర్నింగ్ అధికారి సత్య ప్రసాద్ మాట్లాడుతూ మే నెలలో జరిగే పార్లమెంటు ఎన్నికలకు సెక్టార్ అధికారులు పోలింగ్ కేంద్రాలను సమర్థవంతంగా పరిశీలించి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరారు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పోలింగ్ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచేందుకు బిల్డింగులకు రంగులు వేయించాలని కోరారు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు రూట్ మ్యాప్ లను కూడా పరిశీలించాలని కోరారు సెక్టార్ అధికారులు ఎన్నికల కు సంసిద్ధం కావాలని కోరారు పోలింగ్ కేంద్రాలలో సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు ఐదు మండలాల సెక్టార్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెల్పిన ఎస్సీ సెల్ అధ్యక్షులు**



కారేపల్లి, మార్చి23(జనంసాక్షి) : రాష్ట్రం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగిరి ప్రితమ్ ను కారేపల్లి మండల ఎస్సీ సెల్ ఆధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్ ఆధ్వర్యంలో నాయకులు శనివారం కలిశారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పుట్టిన రోజు కావటంతో ఆయన సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. శాలవ, బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బందయ్య, నాయకులు నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గుండాల మండలం నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక



గుండాల, మార్చి 23 (జనం సాక్షి) గుండాల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా యాసారపు తిరుపతి (ప్రజా జ్యోతి ), కార్యదర్శిగా తవిడిశెట్టి నాగరాజు( దిశ) ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శనివారం మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ సమావేశం లోనూతన కమిటీ వేయడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా కోడూరు పాప చారి(ప్రజాపక్షం), ఉపాధ్యక్షులుగా ఎండి యాకూబ్(సూర్య), సహాయ కార్యదర్శిగా మార్తా రామకృష్ణ(వార్త) లను ఎన్నుకోవడం జరిగింది. వీరితోపాటు కమిటీ సభ్యులుగా యాసారపు యాకయ్య (సాక్షి), మాచర్ల రంజిత్ (ఆంధ్రజ్యోతి), గడ్డం నారాయణ (వి6 వెలుగు), పెండేకట్ల సత్యం (నమస్తే తెలంగాణ) జాడి రాజు (ఈనాడు,) సారంగపాణి (ఆంధ్రప్రభ), జావిద్ (నవతెలంగాణ ),రాచకొండ సంతోష్ (మన తెలంగాణ), మాచర్ల వంశీ రాజ్ (జనం సాక్షి) ఊకే రామకృష్ణ (నవ భూమి) తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్

కల్లూరు, మార్చి 23(జనం సాక్షి).





కల్లూరు మండల పరిధిలోని కప్పల బంధం గ్రామంలో శనివారం జరిగిన పలు శుభకార్యాలలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామానికి చెందిన కర్నాటి నర్సిరెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమం శనివారం జరిగింది. కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు డాక్టర్ మట్టా దయానంద్ నూతన గృహప్రవేశం కార్యక్రమంనకు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులు బంధుమిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా–కప్పలబంధం గ్రామం చెందిన కోటిపల్లి కుమారుడు వరుడు చి " దుర్గాప్రసాద్, వధువు చి " శశి రేఖ వివాహం సందర్భంగా నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కల్లూరు పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఆకస్మికంగా అనారోగ్యమునకు గురై వైద్య చికిత్సలు పొందుతున్న పెనుబల్లి మండలం కరాలపాడు గ్రామానికి చెందిన కొలికపోగు యాలాద్రిని పరామర్శించారు. ఆసుపత్రి నిర్వాహకులు ప్రముఖ వైద్యులు డాక్టర్ జి సోమలింగారెడ్డిని యాలాద్రి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించి త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకునే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు , పసుమర్తి చంద్రరావు ,భాగం ప్రభాకర్, ఆలకుంట నరసింహారావు, మాజీ ఎంపీటీసీ జిల్లెల్ల కృష్ణారెడ్డి, శీలం నాగిరెడ్డి, తేళ్లూరి లాలయ్య, ఎంపీటీసీ లక్కిరెడ్డి గోపిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే అధికారికంగా జరపాలి



గుండాల, మార్చి 23 (జనం సాక్షి)గుండాల మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు, సుకుదేవ్ 93వ వర్ధంతిని నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే షాహిద్ మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం 23 ఏళ్లకే తన ప్రాణాల్ని నవ్వుతూ వదిలేసిన భగత్ సింగ్ వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే అధికారికంగా నిర్వహించాలని భగత్ సింగ్ కు భారతరత్న ప్రకటించాలని, నిరుద్యోగ యువత కోసం భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ఏర్పాటు చేయాలని, భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని, దేశం కోసం ప్రాణాలర్పించిన వారికి సరయిన గౌరవాన్ని దక్కించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కార్యక్రమంలో మండల నాయకులు ఎస్కే నాసీర్, పవన్ కళ్యాణ్ ,వరుణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## మతతత్వం శత్రువన్న భగత్‌సింగ్..

మధిర ఆర్.సి మార్చి 23. (జనంసాక్షి)
డివైఎఫ్ఐ,ఐద్వా, రైతు,వ్యవసాయ కార్మిక సిఐటియు ప్రజా సంఘాల అధ్యర్యంలో భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ 93వ వర్ధంతి సందర్భంగా మధిర భగత్ సింగ్ విగ్రహా%శీ% వద్ద వారికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమనికి రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మందా సైదులు అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భారత ప్రజాతంత్ర యువజన సమైఖ్యా జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ పూలమాలతో నివాళులు అర్పించి,మాట్లాడుతూ భగత్‌సింగ్ మతత్వానికి వ్యతిరేకంగా మాట్లాడే వారిని మతం వ్యక్తిగత అంశంగా ఉండాలన్నారు.అయితే అది రాజకీయాల్లో చొరబడి మతోన్మాద రూపం తీసుకున్నప్పుడు దాన్ని ఒక పెద్ద శత్రువుని ఎదుర్కొన్నట్టుగానే ఎదుర్కోవాలి అని భగత్‌సింగ్ చెబుతుండేవారని తెలిపారు. మతం,మూఢనమ్మకాల బంధనాల నుండి ప్రజలు తామంతట తాము విముక్తి అవ్వా లని.దేశ ప్రగతికి అంధవిశ్వాసాలు,మతమౌఢ్యము ఓ పెద్ద అడ్డంకిగా తయారయ్యాయని అని కూడా భగత్ సింగ్ అన్నట్లు తెలిపారు .ఇప్పుడు దేశంలో బుసలు కొడుతున్నది,వినాశకర పరిస్థితులు సృష్టిస్తున్నది,కార్పొరేట్ల బంధంతో మిలాఖత్ అయిన మతతత్వం.దేశానికి పొంచి ఉన్న మతతత్వ ప్రమాదాన్ని, తొంబైయేండ్ల క్రితమే భగత్‌సింగ్ గుర్తించగలిగాడుఅన్నారు.బ్రిటిష్ వలసవాద సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడుతూ,దేశవిముక్తి కోసం నవ్వుతూ ఉరికంబమెక్కిన అసమాన



స్వాతంత్ర్య పోరాట యోధుడైన భగత్‌సింగ్ అతని సహచరులు రాజ్‌గురు,సుక్ దేవ్‌లను 1931 మార్చి 23న నాటి బ్రిటిష్ ప్రభుత్వం ఉరితీసిన రోజు ఈ రోజన్నారు.నేడు దేశంలో మనువాద సిద్ధాంత పునాదుల మీద నిర్మితమైన,మతతత్వ బీజేపీ అధికారాన్ని శాసిస్తూ దాని అసలు లక్ష్యం లౌకిక భారతదేశాన్ని మత రాజ్యంగా మార్చడం అని తెలిపారు. ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించి,మతతత్వం రెచ్చగొట్టి నిస్సిగ్గుగా బీజేపీ మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా దేశాన్ని కాపాడుకు నేందుకు భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌ల పోరాటస్పూర్తితో ముందుకు సాగడమే నేటి కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి మండవ పణ ంద్ర కుమారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తెలప్రోలు రాధాకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు శీలం నరసింహారావు, పడకంటి మురళి, తోర్లికొండ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసును చెందించిన పోలీసులు.. ఇద్దరు దొంగలు అరెస్ట్..

### వివరాలు వెల్లడించిన సీఐ మధు..

మధిర ఆర్.సి మర్చి 23. (జనంసాక్షి)
అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రభంజన్ మెడికల్ షాపులో జరిగిన చోరీ కేసును పోలీసులు చెందించారు. దీంతోపాటు విజయవాడ సత్యనారాయణ పురం పోలీసు స్టేషన్ పరిధిలో బైక్ దొంగిలించి నిందితులు మధిర లో తిరుగుటుండగా ఎస్సై సంధ్య



వాహనాల తనిఖీ చేయగా అనుమానం తో అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు సీఐ తెలిపారు. ఈ రెండు చోరీలుకు పాల్పడినది మధిరకు చెందిన ఇద్దరు వ్యక్తులు అని తెలిపారు. నిందితుల వద్ద నుండి ఒక బైక్ తో పాటు రూ. 22500 నగదు స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసినట్లు మీడియా సమావేశంలో సిఐ మధు తెలిపారు.ప్రజలే ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ మధు విజ్ఞప్తి చేశారు. తక్కువ సమయంలోనే చోరీ కేసును చేదించిన ఎస్సై సంధ్యతో పాటు సిబ్బందిని సీఐ మధు అభినందించారు. ఈ సందర్భంగా వరుస దొంగతనాలపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ ఇకనుంచి మధిర పట్టణంలో ముమ్మరంగా పోలీస్ గస్తీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు పెట్రోలింగ్ ముమ్మరంగా ఉంటుందని తెలిపారు. హిజ్రాలపై వస్తున్న విమర్శలకు వారికి తగిన కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. వారి ఆగడాలు ఆగకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి లాంటి మాదకద్రవ్యాలపై రోజు నిఘా ఉంటుందన్నారు.

## ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల తరలింపుపై ప్రభుత్వం శాస్త్రీయంగా ఆలోచించాలి..

### విద్యార్థి సంఘ నేత షేక్ బాజీబాబా..

ఖమ్మంటౌన్,మార్చి 23(జనంసాక్షి)
ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల తరలింపుపై ప్రభుత్వం శాస్త్రీయంగా ఆలోచించాలని %దీ=కా% పార్టీ విద్యార్థి విభాగం(%దీ=కాం%) జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీబాబా అన్నారు.ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలోని విద్యార్థులతో కలిసి మాట్లాడిన ఆయన విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.మెడికల్ కళాశాల తరలింపు




విషయంలో ప్రభుత్వం ఆలోచించాలని,శాస్త్రీయ పరంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.ప్రభుత్వ హాస్పటల్ మరియు మెడికల్ కళాశాల పక్కపక్కనే ఉండటం వల్ల విద్యార్థులకు ప్రాక్టీస్ మరియు క్లాసుల విషయంలో సౌలభ్యంగా ఉంటుందని,కళాశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని,విద్యార్థులకు క్రీడలకు సంబంధించిన కోర్టులను ఏర్పాటు చేయాలని,కళాశాల విస్తీర్ణం కోసం పక్కనే ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను కూడా మెడికల్ కళాశాలకు అనుసంధానం చేయాలని, ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థుల పక్షాన ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## వివిధ శాఖల కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ నాయక్

ఖమ్మం అర్బన్, మార్చి23(జనంసాక్షి)
అధికారులు, సిబ్బంది కార్యాలయ పనివేళలు పాటించాలని, విధుల నిర్వహణ సక్రమంగా నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, నూతన కలెక్టరేట్ లోని వివిధ శాఖల కార్యాలయాల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. సిబ్బంది గైర్హాజరుకు అధికారుల ముందస్తు అనుమతి పొందాలని, అనుమతి లేనిది గైర్హాజరు అయితే శాఖాపర చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యాలయం లోపల, పరిసరాల శుభ్రతను పాటించాలన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమూది, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది వున్నారు.

## కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి

ఖమ్మం అర్బన్, మార్చి23(జనంసాక్షి)
పోరాట యోధుడు, అమరజీవి భగత్ సింగ్ 93వ వర్ధంతి సభను సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరపాలని యిచ్చిన పిలుపులో భాగంగా శనివారం ఖమ్మం



నగరంలోని పాత బస్టాండు సెంటర్ వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహం వద్ద భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. రైతు సంఘాల రాష్ట్ర నేతలు భాగం హేమంతరావు, మాదినేని రమేష్, ఆవుల వెంకటేశ్వర్లు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజ్యాంగంపై దాడికి ప్రయత్నిస్తున్న దని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పైన దాడులు కొనసాగిస్తుందని, ఈ దాడులు ప్రధానంగా దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీల పైన జరుగుతున్నాయని, ఈ కాలంలో వీరిపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయని అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో "సేవ్ డెమోక్రసీ" అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్ళి ప్రజలకు బిజెపి ప్రభుత్వ అకృత్యాలను తెలియజెప్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వడం లేదని, మద్ధతు ధర కావాలని ప్రశ్నిస్తూ ఉద్యమిస్తున్న రైతులపై కాల్పులు జరపటం హేయమైన చర్య అని అన్నారు. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో రైతులు వారి హక్కుల కోసం పోరాటం చేయాలని కోరారు. భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకొని రైతులు, ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపైన పోరాటం చేయాలని, రైతు చట్టాలకు వ్యతిరేకంగా, కనీస మద్దతు ధరపై చివరికంటా పోరాటాన్ని కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మలీదు నాగేశ్వరరావు, కుటుంబరావు, రమేష్, నాయకులు నవీన్‌రెడ్డి, మనోహర్, మీరా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ భక్తబృందం ఆధ్వర్యంలో పాదయాత్ర

కల్లూరు, మార్చి 23(జనం సాక్షి)
కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజారా గ్రామానికి చెందిన శ్రీరామ భక్త బృందం ఆధ్వర్యంలో గోటితో వలచిన కోటి తలంబ్రాలను సాంప్రదాయ బద్ధంగా సీతారాముల కళ్యాణం మహోత్సవమునకు అందించేందుకు సుమారు వందమంది భక్తులు కాలినడకన భద్రాచలం బయలుదేరి వెళ్లారు. పుల్లయ్య బంజర గ్రామంలో గత వారం రోజుల నుండి శ్రీరామ భక్త బృందం ఆధ్వర్యంలో భద్రాచలం సీతారాముల వారి కళ్యాణానికి గోటితో వలసిన కోటి తలంబ్రాలుసిద్ధం చేశారు.దింతో పుల్లయ్య బంజర గ్రామం నుండి సుమారు 100 మంది భక్త బృందం పాదయాత్రగా భద్రాచలం తరలి వెళ్ళారు.ఈ కార్యక్రమంలో కిష్టంశెట్టి నరసింహారావు పసుపులేటి సుబ్బారావు ,బుర్రి వెంకట రామారావు ,కురువెల్ల కృష్ణమాచారి ,వాసిని కిషోర్ ,నున్న నరసయ్య ,వంగల శ్రీనివాసరావు ,తండు లక్ష్మణరావు ,గంగవరపు పుల్లమ్మ తధి తరులు పాల్గొన్నరు.



## భగత్ సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్ ల వర్ధంతి వేడుకలు

కల్లూరు, మార్చి 23(జనం సాక్షి)
కల్లూరు మండలం, పేరువంచ గ్రామంలో.. భారత మాతకు దాస్య విముక్తి కలిగించే పోరాటంలో బ్రిటీష్ వాడ్ని గడ గడలడించి, తెల్లవాడి గుండెను చీల్చి చండాడిన వీర యోదులు, భగత్ సింగ్, రాజగురు ,సుఖ్ దేవ్ ల త్యాగాలను స్మరించు కుంటూ పేరువంచ గ్రామంలో వారి 93వ వర్ధంతి వేడుక లనుభగత్ సింగ్ యూత్ అధ్యక్షులు పరిమి భరత్ ఆధ్యర్యంలో శనివారము ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో భగత్ సింగ్ యూత్ కొండపల్లి మురళీ ,బడుగు వెంకటేశ్వరావు,షేక్ సైదులు,తురక



వంశీ, రాయల సాయి, వెంకట చారి,రాయల ప్రసాద్,మురళీ, తోట సాయి, గుమ్మ సతీష్,వంశీ,పాల్గొన్నారు

# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

## పౌర హక్కుల సంఘం కార్యదర్శి డి శిరీష




వైరా ,మార్చి23(జనంసాక్షి)

కేంద్రంలో అధికారంలో ఉన్న ఆర్ఎస్ఎస్ బిజెపి మోడీ ప్రభుత్వం మనువాద మతోన్మాద మారణకాండ కు వ్యతిరేకంగా విద్యార్థులు యువకులు పోరాడాలని పౌర హక్కుల సంఘం( సి ఎల్ సి ) జిల్లా సహాయ కార్యదర్శి డి శిరీష పిలుపునిచ్చారు.

విద్య కాషాయీకరణకు వ్యతిరేకంగా, ఉపాధి హక్కుల సాధన కోసం మార్చి 23న షహీద్ భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ ల 93వ వర్ధంతి సభను పివైఎల్ పిడిఎస్యు వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో, పి వై ఎల్ డివిజన్ నాయకులు ఆలకుంట శ్రీను అధ్యక్షతన,మార్చి 23న వైరాలో విక్రమ్ భవనంలో నిర్వహించడం జరిగింది. పౌరహక్కుల సంఘం(సి ఎల్ సి )జిల్లా సహాయ కార్యదర్శి డి శిరీష ప్రసంగిస్తూ, రవి అస్తమించనిబ్రిటిష్ సామ్రాజ్యవాదులు భారతదేశాన్ని 200 ఏండ్లు దోపిడీ చేసినారని,దానిని అంతం చేయటానికి జాతీయోద్యమ సమరంలో షహీద్ భగత్ సింగ్ రాజగురు,సుఖదేవ్ నాయకత్వంలో నవ జవాన్ భారత సభ, హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ ఆర్మీ నాయకత్వంలో ప్రాణాలను తెగించి పోరాడినారని, ఉరి కంభం మీద బలిదానాలైనారని వారి ఆశయ సాధన కోసం విద్యార్థులు యువకులు పోరాడి, నేటి బిజెపి ఆర్ఎస్ఎస్ మనువాద మతోన్మాదుల ఉన్మాద మారణకాండను వ్యతిరేకిస్తూ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం బడా కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వ ఆస్తులను కట్టబెడుతూ, ప్రశ్నించిన మేధావులను పౌరులను తప్పుడు కేసులు పెట్టి జైళ్ళల్లో బంధిస్తున్నారని, డబుల్ బుల్డోజర్ ప్రభుత్వాలలో సంఘపరివారు బజరంగ్ దళ్ వంటి పెద్ద పెద్ద అవినీతి తిమింగలాలు దోచుకుంటున్నా గాని వారి మీద ఇడి గాని, ఐటీ గాని, సిబిఐ గాని కనీస చర్యలు కూడా తీసుకోవటం లేదని వారిని రక్షిస్తున్నారని ప్రభుత్వ సంస్థలు మోడీ ప్రభుత్వ అజమాయిషి లోకి వెళ్లిపోయాయని ఆమె తీవ్రంగా విమర్శించారు. ప్రగతిశీల యువజన సంఘం(పి వై ఎల్ )జిల్లా కార్యదర్శి ఎన్వి రాకేష్ హాజరై ప్రసంగిస్తూ నేటి యువతరం భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి తోటి దోపిడీ పాలకవర్గాలకు వ్యతిరేకంగా ఉపాధి హక్కుల కోసం, జీవించే హక్కుల కోసం ధైర్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న సంగుపరివారు ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలు కార్పొరేట్ విధానాలుఅనుసరించి నిరుద్యోగ సమస్యను పెంచి యువతను పక్కదారులు పట్టిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మద్యపానం గుట్కాలు వంటి సామ్రాజ్యవాద విష సంస్కృతి పెంచి పోషించి యువతను పకదారులు పట్టిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సభలో పి వై నాయకులు ఎత్తర రమేష్ గోగుల వెంకన్న,డి దేవా తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో విద్య, ఉపాధి కోసం ఉద్యమిద్దాం..

## నామాల ఆజాద్, ఆవుల అశోక్..




ఖమ్మం టౌన్,మార్చి23(జనంసాక్షి)

పి డి ఎస్ యు, పి వై ఎల్ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి.గత రెండు దఫాలుగా విద్యార్థి, యువతకు ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయని బీజేపీ ని నిలదీయండి. నామాల ఆజాద్, ఆవుల అశోక్.సూచించారు.దేశంలో మతం, మూఢనమ్మకాలు, దేశ ప్రగతికి అంద విశ్వాసాలుగా, మత మౌఢ్యం ఓ పెద్ద అడ్డంకిగా తయారయ్యాయని పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన ఎన్ ఆజాద్ తెలిపారు.స్థానిక %ా= ఒ దీ+చీ=% ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పి డి ఎస్ యు, పి వై ఎల్ ఆధ్వర్యంలో జరిగిన భగత్ సింగ్ 93 వర్ధన్ సభలో వారు ముఖ్యవక్తలుగా పాల్గొని ప్రసంగించారు.గత పది సంవత్సరాలుగా పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం తన ఎన్నికల వాగ్దానాల్లో ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని తుంగలో త్రోక్కినందుకు బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. దేశంలో నిరుద్యోగం, పేదరికం, అంటరానితనం రుగ్మతలు లేని సమాజం కోసం కృషి చేయడమే భగత్ సింగ్ అర్పించే నిజమైన నివాళులన్నారు.దేశంలో విద్యను భ్రష్టు పట్టించడం కోసం, విద్యా కాషాయకరణ చేయడం కోసం, ప్రభుత్వాలు నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చిందని వారు దుయ్యాబట్టారు. దేశంలోని ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి విద్యను కార్పోరేట్, విదేశీ కంపెనీలకు ధారాదత్తం చేసే దిశగా అడుగులు వేస్తున్న మోడీ ప్రభుత్వ కుట్రలకు త్రిప్పి కొట్టలన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలలో మత భావాలజలమును పెంచి పోషిస్తున్న అర్ఎస్ఎస్, బీజీపీ కుట్రలకు వ్యతిరేకంగా నిలబడటమే భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.పి డి ఎస్ యు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి అవుల అశోక్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యం లేకుండా చట్ట బద్ద సంస్థలను స్వయం ప్రతిపత్తి లేకుండా నిర్వీర్యం చేస్తున్నాయని వారు విమర్శించారు. దేశంలో ప్రతిపక్షం లేకుండా ప్రశ్నించే వారిని అరెస్ట్ చేస్తున్నారని వారు దుయ్యబట్టారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని పెంచుకొని భగత్ సింగ్ బాటలో ముందుకు సాగాలని వారు పులుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి పి వెంకటేష్ పి వై ఎల్ ఖమ్మం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మంద సురేష్, జిక్కుల భరత్, నగర కార్యదర్శి రవీందర్, పిడిఎస్యు ఖమ్మం నగర కార్యదర్శి కరుణ్, నాయకులు శ్రీకాంత్ లాల్ పాషా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు, సిబ్బంది అవగాహన కలిగివుండాలి:అదనపు కలెక్టర్

ఖమ్మం అర్బన్, మార్చి23(జనంసాక్షి)

లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన విధి విధానాల గురించి ప్రభుత్వ అధికారులు, సిబ్బంది అవగాహన కలిగివుండాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అధికారులు, సిబ్బందికి ఎన్నికల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అధికారులందరూ నిబంధనలను పాటించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క అధికారి వారి శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులతో సమావేశం నిర్వహించి, ఎన్నికల నియమావళిని తెలియజేయాలని, ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సి-విజిల్ యాప్ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సి-విజిల్ యాప్ ద్వారా చేసిన ఫిర్యాదులు గోప్యంగా ఉంచబడతాయని, ఎన్నికలకు సంబంధించి ఎటువంటి సంఘటనలు జరిగిన ఫోటోలు, వీడియోలతో సహా సి-విజిల్ యాప్ లో అప్లోడ్ చేయవచ్చని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, మాస్టర్ ట్రైనీ కొండపల్లి శ్రీరామ్, అసిస్టెంట్ మాస్టర్ ట్రైనీ మదన్ గోపాల్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా మహిళల సమాతే ఖురాన్

ఖమ్మం బ్యూరో,మార్చి23(జనంసాక్షి)

పవిత్ర ఖుర్ఆన్ గ్రంథం రమజాన్ నెలలో దివినుంచి భువికి అవతరించిన సందర్భాన్ని పురస్కరించుకుని ముస్లిములు ఉపవాసాలు పాటించడం, 30 ఖండాలుగా , 114 పాఠ్యాంశాలుగా ఉన్న ఖుర్ఆన్ పారాయణం విరివిగా చేస్తారు. జమాఅతె ఇస్లామీ హింద్ మహిళా శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మహిళల సమాతే ఖురాన్ (ఖుర్ఆన్ కూటములు) జరుగుతున్నాయని జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా 100 చోట్ల సమాతే ఖురాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నగరంలో ఖిల్లా అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్, ఇంద్రనగర్ అధ్యక్షురాలు హుస్నేన్ బీ, ఇస్లాంపేట అధ్యక్షురాలు ఖాసిమ షాహిన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వీదులలో ప్రతి రోజు జరిగే సమాతే ఖురాన్ కార్యక్రమంలో 30 నుంచి 40 మంది మహిళలు సమావేశమై ఖుర్ఆన్ ను అరబీలో పారాయణం చేస్తున్నారు. అరబీలో చదివిన ఖుర్ఆన్ సూరాల అనువాదాన్ని తెలుసుకుంటున్నారు. ఖుర్ఆన్ లో ఉన్న అల్లాహ్ ఆదేశాలు, ప్రవక్తల గాథలు, షరీఅత్ విధి విధానాలు, జీవన రీతి, జీవిత పరమార్థం, ప్రళయం, పరలోక జీవితం తదితర ఎన్నో విషయాలపై అవగాహన చెందుతున్నారు. అల్లాహ్ తమకు ప్రసాదించిన హక్కుల గురించి అవగాహన పెంచుకుంటున్నారు. అల్లాహ్ అభీష్టం, మానవుని జీవన విధానం తెలియజేసే ఖుర్ఆన్ బోధనలు నిత్యజీవితంలో అలవర్చుకుంటేనే సాఫల్యం అని మహిళా పండితులు ఈ సమావేశాల్లో చెబుతున్నారు.పలుచోట్ల మహిళా పండితుల ఆధ్వర్యంలో జరిగే ఈ సమాతె ఖుర్ఆన్ సమావేశాలకు చక్కని స్పందన వస్తోంది. సోషల్ మీడియాలో సమాతె ఖుర్ఆన్ గ్రూపులు క్రియేట్ చేసుకుని ఎప్పటికప్పుడు ఖుర్ఆన్ సందేశాలను చేరవేసుకుంటున్నారు. ఖుర్ఆన్ చదవడం పూర్తయిన రోజున ఇఫ్తార్ పార్టీలు నిర్వహించుకుని ఖత్మె ఖుర్ఆన్ నిర్వహిస్తున్నారు కొన్ని ప్రచురణ సంస్థలు రోమన్ ఇంగ్లీష్, రోమన్ తెలుగులో అరబీ శబ్దాలు వచ్చేలా ప్రచురించాయి. వాటి అనువాదాలు ట్రాన్సిలిటరేషన్లో మార్కెట్లో లభ్యమవుతున్నాయి. తమకు భాషరాదు, ఖుర్ఆన్ అర్థం చేసుకోలేము అన్న ప్రశ్నకు తావులేదు. ఎవరికి నచ్చిన భాషలో వారు సమాతె ఖుర్ఆన్ నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో చిన్నపిల్లలు, అమ్మాయిలు, గృహిణులు, వృద్ధ మహిళలు ఇలా అంతా కలిసి ఖుర్ఆన్ పారాయం, అనువాదాలు చదివి ఇస్లామ్ ధర్మంపై పరిజ్ఞానాన్ని పెంచుకుంటున్నారు. ఉపవాసాలు మొదలైన రోజు నుంచి పండుగకు కొన్ని రోజుల ముందు వరకు రోజుకు కొంతభాగం చదివి ఖుర్ఆన్ పఠనం పూర్తిచేస్తారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

## భగత్ సింగ్ కు భారతరత్న ప్రకటించాలి

## బండారు రమేష్, టి ప్రవీణ్




ఖమ్మం టౌన్,మార్చి23 (జనంసాక్షి)

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల 93 వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని స్థానిక గాంధీ చౌక్ లోని గాయత్రి డిగ్రీ కళాశాలలో సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్లో ముఖ్య వక్తగా బండారు రమేష్ పాల్గొని మాట్లాడుతూ భగత్ సింగ్ ఈ దేశంలో ఉన్నటువంటి కుల అహంకారాలను పేద ధనిక వ్యత్యాసాలను దేశ స్వాతంత్రాన్ని సాధించే దానికోసం పోరాటం చేశారని స్వాతంత్రం తరువాత దేశంలో ఉన్నటువంటి ప్రజలందరూ సమాన హక్కులతో ఎలాంటి భేదాలు లేని సమాజాన్ని నిర్మించాలని భగత్ సింగ్ కలలు కన్నారని ఆయన తెలియజేశారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ ఈ దేశ స్వాతంత్రం కోసం 23 సంవత్సరాల వయసులోనే చిరునవ్వుతో ఉరి కంబాన్ని ముద్దాడి తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలినటువంటి వ్యక్తి భగత్సింగ్ అని ఆయన పేరును చెప్పుకొని రాజకీయాలు చేసేటువంటి ప్రభుత్వాలు ఆయనకు భారతరత్న ప్రకటించాలని అన్నారు అలాగే నేటి విద్యార్థులు భగత్ సింగ్ పోరాట ప్రతిమను స్ఫూర్తిగా తీసుకొని విద్యారంగంలో వచ్చేటువంటి సమస్యలు పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ తో భాగస్వాములై ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.కళాశాల మేనేజ్మెంట్ సునీల్ మాట్లాడుతూ ఆనాడు స్వాతంత్ర పోరాటంలో ఎందరో ప్రాణాల త్యాగ ఫలితాల వల్ల ఈరోజు మనం ఈ సమాజంలో జీవిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజు నాయకులు వినోద్, వీరేందర్, వెంకట లక్ష్మి, రాగిణి, నవ్య తదితరులు పాల్గొన్నారు.